కరెంట్ అఫైర్స్ రౌండప్

2019 (జూలై - డిసెంబర్)

తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) నియామక పరీక్షలతోపాటు ఇతర పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు ఉపయోగపడేలా 2019 జూలై నుంచి డిసెంబర్ వరకు ఆర్నెల్ల కరెంట్ అఫైర్స్ అందిస్తున్నాం.

→ నిన్నటి 'విద్య' తరువాయి

- సాయుధ దళాలకు ఇచ్చే ప్రతిష్టాత్మక ప్రెసిడెంట్స్ కలర్స్ అవార్డు అందుకున్న సాయుధ దళ సంస్థ? –కార్ప్స్ ఆఫ్ ఆర్మీ ఎయిర్ డిఫెన్స్
- దేశంలోనే తొలి ప్రైవేటు రైలు 'తేజస్ ఎక్స్‌ప్రెస్' ఏయే మార్గాల మధ్య నడుస్తుంది? –లక్నో–న్యూఢిల్లీ
- గ్రామీణ స్వచ్ఛతా సర్వే–2019 ప్రకారం దేశంలోనే అత్యంత పరిశుభ్రమైన జిల్లా? –పెద్దపల్లి జిల్లా, తెలంగాణ
- దేశంలోనే అత్యంత వేగంగా ప్రయాణించే రెండో 'వందే భారత్ ఎక్స్‌ప్రెస్'ను ఏయే మార్గాలలో నడుపుతున్నారు? – ఢిల్లీ– కత్రా
- దేశంలోనే మొదటిసారి నిమోకోనియోసిస్ అనే వ్యాధి గుర్తింపు, ముందస్తు జాగ్రత్త, నియంత్రణ, పునరావాసంపై విధానాన్ని ప్రకటించిన రాష్ట్రం ? –రాజస్థాన్
- ఏ ఆధ్యాత్మిక గురువుకి నివాళిగా లోహియన్ ఖాస్ న్యూఢిల్లీ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ పేరును సర్బత్ దా బాల ఎక్స్‌ప్రెస్‌గా మార్చారు? –గురునానక్ దేవ్
- భారతదేశంలోనే తొలిసారిగా ప్రభుత్వానికి ప్రజలకు అనుసంధానంగా ఉంటూ 500 రకాల సేవలను అందించే గ్రామ సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టిన రాష్ట్రం ఏది? –ఆంధ్రప్రదేశ్
- విద్యుత్ ప్లాంట్లకు బొగ్గు సరఫరా చేయడంలో పారదర్శకతతో పాటు సమన్వయాన్ని ఏర్పరిచేందుకు కేంద్రమంత్రులు ఆర్కే సింగ్, శ్రీ ప్రహ్లాద్ జోషిలు ప్రారంభించిన పోర్టల్ పేరు? –ప్రకాష్
- ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన (పీఎమ్‌జేఏవై) పథకం కింద చికిత్స పొందిన క్యాన్సర్ బాధితులు అత్యధికంగా ఏ రాష్ట్రానికి చెందిన వారు? –తమిళనాడు
- భారతదేశంలోనే మొదటిసారి ఈ–వేస్ట్ క్లినిక్‌ను ఏ నగరంలో ఏర్పాటు చేయనున్నారు? –భోపాల్, మధ్యప్రదేశ్
- ప్లాస్టిక్ వ్యర్థాల నుంచి డీజిల్‌ను ఉత్పత్తి చేసే భారతదేశపు తొలి ప్లాంట్‌ను ఎక్కడ ప్రారంభించారు? –మథుర, ఉత్తరప్రదేశ్
- పెట్రోలియం ఎగుమతి చేసే దేశాల సంస్థ(ఒపెక్) నుంచి ఆర్థిక సమస్యలతో 2020 జనవరి 1 నుంచి వైదొలిగిన దేశం ఏది? –ఇక్వెడార్
- ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డెవలప్‌మెంట్స్ తొలిసారిగా నిర్వహించిన ప్రపంచ స్మార్ట్ సిటీ ఇండెక్స్–2019' ప్రకారం అగ్రస్థానంలో ఉన్న నగరం? –సింగపూర్
- గ్లోబల్ ఫైర్ పవర్ ప్రకారం మిలటరీ స్ట్రెంత్ ర్యాంకింగ్స్–2019లో భారత్ ఏ స్థానంలో ఉంది ? –4
- తీరప్రాంత పర్యవేక్షణ వ్యవస్థ అందించడానికి భారత్ ఏ దేశంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది? –బంగ్లాదేశ్
- 39వ విశ్వకవి సమ్మేళనం–2019 ఏ నగరంలో జరిగింది? –భువనేశ్వర్, ఒడిషా
- అంతర్జాతీయ ఆర్థిక వేదిక(డబ్ల్యూఈఎఫ్) విడుదల చేసిన అంతర్జాతీయ పోటీతత్వ సూచీ 4.0., 2019లో అగ్రస్థానంలో నిలిచిన దేశం? –సింగపూర్
- వరల్డ్ ఎకనమిక్ ఫోరం విడుదల చేసిన గ్లోబల్ కాంపిటీటివ్ ఇండెక్స్–2019లో భారత్ ర్యాంకు? –68
- ప్రపంచ అభివృద్ధి నివేదిక –2020: ''గ్లోబల్ వాల్యూ చెయిన్స్ యుగంలో అభివృద్ధి కోసం ట్రేడింగ్'' అనే నివేదికను విడుదల చేసిన సంస్థ ఏది? –ప్రపంచ బ్యాంకు
- స్టాండర్డ్ అండ్ పూర్ గ్లోబల్ రేటింగ్స్ ప్రకారం 2019–2020 సంవత్సరానికి గాను భారతదేశ జీడీపీ వృద్ధి ఎంత? –6.3%
- వాహన కాలుష్య నియంత్రణ చర్యల్లో భాగంగా భారత్ బీఎస్–4 వాహన ఉద్గార ప్రమాణాలను బీఎస్–6లోకి మార్పు ఎప్పటి నుంచి అమల్లోకి తీసుకురానుంది? –ఏప్రిల్ 2020
- సీఎస్ఆర్ఐ, ఎన్‌జీఆర్ఐ, కేంద్ర భూగర్భజల బోర్డు, జలశక్తి మంత్రిత్వ శాఖల శాస్త్రవేత్తల బృందం 'పురాతన కాలంలో ఖననం చేసిన నది'ని ఎక్కడ గుర్తించింది? –ప్రయాగరాజ్, ఉత్తరప్రదేశ్
- ఏ దేశానికి చెందిన స్మాల్ స్పైక్ యాంటీ ట్యాంక్ గైడెడ్ క్షిపణుల (ఏటీజీఎమ్)ను ఇండియన్ ఆర్మీలోకి చేర్చారు? –ఇజ్రాయెల్
- ఖండాతర బాలిస్టిక్ క్షిపణి(ఐసీబీఎమ్) 'ఎల్‌జీఎమ్–30జి మైన్యూట్‌మ్యాన్ III' ని ఏ దేశం పరీక్షించింది? –యూఎస్ఏ
- జీవకణాలు ఆక్సిజన్ లభ్యతను ఏవిధంగా గుర్తించి, గ్రహిస్తాయో తెలిపిన పరిశోధనకు గాను మెడిసిన్ విభాగంలో ఉమ్మడి నోబెల్ బహుమతి పొందినవారు? – విలియం జికేలిన్ జేఆర్, పీటర్ జె.రాట్లీ ఫ్, జార్జ్ ఎల్ సెమెన్జా
- విశ్వసృష్టిలో సైద్ధాంతిక ఆవిష్కరణలు చేసినందుకు 2019 సంవత్సరానికిగాను భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి అందుకున్న శాస్త్రవేత్త ఎవరు? –జేమ్స్ పీబులస్
- నాలుగో ఆసియా ఎన్విరాన్‌మెంటల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అవార్డును 2019 సంవత్సరానికిగాను ఏ భారత అటవీ అధికారి అందుకున్నారు? –రమేష్ పాండే
- భారతదేశపు తొలి తేలియాడే బాస్కెట్‌బాల్ కోర్టును ఎక్కడ ప్రారంభించారు? –ముంబై, మహారాష్ట్ర
- 10వ ఏషియన్ ఏజ్‌గ్రూప్ చాంపియన్‌షిప్స్–2019 ఎక్కడ నిర్వహించారు? –బెంగళూరు, కర్ణాటక
- ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ అథ్లెటిక్స్ ఫెడరేషన్స్(ఐఏఏఎఫ్) నిర్వహించిన ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్–2019 17వ ఎడిషన్ ఎక్కడ జరిగింది? –దోహా, ఖతార్
- భారత వాయుసేన 87వ ఎయిర్‌ఫోర్స్ డేను ఎప్పుడు నిర్వహించింది? – 2019 అక్టోబర్ 8
- ఏటా ప్రపంచ పోస్టుడేను ఎప్పుడు జరుపుకొంటారు? –అక్టోబర్ 9
- పూర్తిస్థాయిలో ప్రసూతి, నవజాత శిశు మరణాలను నివారించేందుకు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రి డాక్టర్ హర్షవర్ధన్ ప్రారంభించిన కొత్త విధానం ఏమిటి? –సురక్షిత్ మంత్రిత్వ అశ్వాసన్ (సుమన్)
- మొదటి సెట్ (36) రాఫెల్ విమానాలను భారత్‌కు పంపిణీ చేసిన దేశం? –ఫ్రాన్స్
- హెన్లీ అండ్ పార్టనర్స్ అక్టోబర్ 9న విడుదల చేసిన 2019 పాస్‌పోర్టు ఇండెక్స్‌లో అగ్రస్థానంలో ఉన్న దేశాలు? –జపాన్, సింగపూర్
- హెన్లీ పాస్‌పోర్టు ఇండెక్స్‌లో భారత్ ర్యాంకు ఎంత? –82
- ప్రపంచవ్యాప్తంగా దాదాపు 2.2 బిలియన్ల మంది దృష్టిలోపం, అంధత్వంతో జీవిస్తున్నారని మొదటి విజన్ నివేదికను విడుదల చేసిన సంస్థ? –ప్రపంచ ఆరోగ్య సంస్థ
- పురుషుల మధ్య, ప్రకృతికీ సంస్కృతికీ మధ్య, వివేచనకీ, అవివేకానికీ మధ్య వారి అంతరాల్లో రగులుతోన్న అంతర్మథనాన్ని అద్భుతంగా వర్ణిస్తారని 2018 సంవత్సరానికి గాను సాహిత్యంలో నోబెల్ అవార్డు అందుకున్నవారు? –ఓల్గా టోర్కార్చ్జుజ
- కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్. హర్ష్ వర్ధన్ ప్రారంభించిన విపత్తు ప్రమాద హెచ్చరిక పరికరం పేరు ఏమిటి? –గగన్ ఎనేబుల్డ్ మారినర్స్ ఇన్‌స్ట్రుమెంట్ ఫర్ నావిగేషన్ అండ్ ఇన్‌ఫర్మేషన్
- జాతిపిత మహాత్మాగాంధీ 150వ పుట్టిన రోజు సందర్భంగా ఏ దేశం స్మారక నాణేన్ని జారీ చేయనుంది? –యునైటెడ్ కింగ్‌డమ్ (యూకె)
- టెక్నాలజీ పాలనపై జరిగిన జీ–20 ప్రపంచ స్మార్ట్ సిటీస్ ఆలయన్స్‌లో సభ్యత్వం పొందిన దేశం? –ఇండియా
- 2019 సంవత్సరానికి గాను నోబెల్ శాంతి బహుమతితో సత్కరించబడిన వారు? –అబి అహ్మద్ అలీ
- ఫోర్బ్స్ ఇండియా 2019 సంవత్సరానికి గాను విడుదల చేసిన ఫోర్బ్స్ ఇండియా సంపన్నుల జాబితాలో 51.4 బిలియన్ డాలర్లతో వరుసగా 12వ సారి అగ్రస్థానంలో ఉన్న వ్యక్తి ఎవరు? –ముఖేష్ అంబానీ
- భూమి ఐనోస్ఫియర్ అధ్యయనం కోసం నాసా ప్రయోగించిన అంతరిక్ష వాతావరణ ఉపగ్రహం పేరు ఏమిటి? –ఐనోస్ఫియర్ కనెక్షన్ ఎక్స్‌ప్లోరర్ (ఐకాన్)
- కేరళలో కనుగొన్న చిన్నపాటి బావుల భూగర్భజలాల్లో నివసించే ఈల్ లోచ్ జాతికి చెందిన చేపల పేర్లు? –పాంగియో భుజియా
- శ్రీలంకను ఓడించి తమ 18వ విజయంతో అంతర్జాతీయ వన్డే క్రికెట్‌లో వరుసగా అత్యధిక విజయాలు సాధించిన రికార్డును ఏ దేశ మహిళా క్రికెట్ జట్టు బద్దలు కొట్టింది? –ఆస్ట్రేలియా
- భారతదేశపు తొలి 'గార్బేజ్ కేఫ్'ను ఎక్కడ ప్రారంభించారు? –అంబికాపూర్, ఛత్తీస్‌గఢ్
- హరిత వాయువుల ఉద్గారాలను తగ్గిస్తూ వాతావరణ స్థితిస్థాపకతను మెరుగుపరచడమే లక్ష్యంగా సి–40 ప్రపంచ మేయర్స్ సదస్సు–2019 ఏడో ఎడిషన్ శిఖరాగ్ర సమావేశం ఎక్కడ జరిగింది? –కోపెన్‌హెగన్, డెన్మార్క్
- 'మేము కోరుకునే భవిష్యత్తు గ్రీన్ మొబిలిటీపై ఆధారపడుతుంది' అనే నేపథ్యంతో సి–40 ప్రపంచ మేయర్స్ శిఖరాగ్ర సమావేశంలో 6వ సి–40 సిటీస్ బ్లూమ్‌బర్గ్ ఫిలాంత్రోపీస్ అవార్డును గెలుచుకున్న నగరం? –కోల్‌కతా, ఇండియా
- అన్ని సహకార బ్యాంకుల(పట్టణ, రాష్ట్ర, జిల్లా కేంద్ర) కోసం ఆర్బీఐ ప్రారంభించిన కొత్త రిపోర్టింగ్ వ్యవస్థ పేరు ఏమిటి? –బ్యాంకుల మౌలిక సదుపాయాల నిర్మాణ కోసం కేంద్ర సమాచార వ్యవస్థ(సీఐఎస్‌బీఐ)
- 2019 జాతీయ తపాలా వారాన్ని ఎప్పుడు నిర్వహించారు? –2019 అక్టోబర్ 9–15
- ప్రపంచ వలస పక్షుల దినోత్సవం (డబ్ల్యూబీడీ)–2019 నేపథ్యం ఏమిటి? –పక్షులను రక్షించడమే ప్లాస్టిక్ కాలుష్యానికి పరిష్కారం
- 'ధర్మగార్డియన్' అనే సైనిక వ్యాయామం ఏ రెండు దేశాల మధ్య జరిగింది? –భారత్, జపాన్
- 'దక్షిణాసియా ఎకనమిక్ ఫోకస్, పతనం 2019: వికేంద్రీకరణ పనిచేయడం' పేరుతో నివేదికను ఏ సంస్థ విడుదల చేసింది? –ప్రపంచ బ్యాంకు
- ప్రపంచ యూత్ చెస్ చాంపియన్‌షిప్– 2019 ఎక్కడ జరిగింది? –ముంబై, మహారాష్ట్ర
- భారత ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ మధ్య రెండో అనధికారిక శిఖరాగ్ర సమావేశం ఎక్కడ జరిగింది? –మహాబలిపురం, తమిళనాడు
- అన్ని కేంద్ర పాలిత ప్రాంతాలు, రాష్ట్రాల్లోని వివిధ సంస్కృతులు కలిగిన ప్రజల మధ్య సంబంధాలను మరింత మెరుగుపరిచే ఉద్దేశంతో నిర్వహించిన 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వారు? –నరేంద్ర మోదీ
- ఏక్‌భారత్ శ్రేష్ఠ భారత్ ఆధ్వర్యంలో రాష్ట్రీయ సంస్కృత మహోత్సవ్ జాతీయ సాంస్కృతిక ఉత్సవం 10వ ఎడిషన్ ఎక్కడ ప్రారంభమైంది? –జబల్‌పూర్, మధ్యప్రదేశ్
- జాతీయ హిందీ సైన్స్ రచయితల తొలి సమావేశం ఎక్కడ జరిగింది? –లక్నో, ఉత్తరప్రదేశ్
- 2019 బ్రిక్స్ దేశాల సాంస్కృతిక మంత్రుల సమావేశం ఎక్కడ జరిగింది? –కర్టీబా, బ్రెజిల్
- ఎస్తర్ డఫ్లో, మైకేల్ క్రెమెర్‌లతో కలిసి 2019 సంవత్సరానికి గాను ఆర్థిక నోబెల్ పురస్కారాన్ని అందుకున్న ప్రవాసభారతీయుడు ఎవరు? –అభిజిత్ వినాయక్ బెనర్జీ
- 2019 ప్రపంచ సంపన్న కొత్త నివేదిక ప్రకారం ప్రపంచంలోనే అత్యంత సంపన్న నగరాల జాబితాలో అగ్రస్థానంలోని నగరాల్లో ఉన్న భారత నగరం ఏది? –ముంబై, మహారాష్ట్ర
- ఇండో–బంగ్లాదేశ్ వాటాదారుల తొలి సమావేశం ఎక్కడ జరిగింది? –గువాహటి, అసోం
- రబీ మార్కెటింగ్ సీజన్ 2020–21 ప్రకారం ఈ కింది వాటిలో ఏ రబీ పంటకు కనీస మద్దతు ధరలో అధిక పెరుగుదల కనిపిస్తుంది? –పప్పుధాన్యాలు
- 'వైద్యరంగంలో సంప్రదాయ వ్యవస్థలు' అనే ఏ దేశ ప్రతిపాదనను భారత కేబినెట్ కమిటీ ఆమోదించింది? –సెయింట్ విన్సెంట్ అండ్ గ్రెనడైన్స్
- రూ.600 కోట్ల రూపాయల వ్యయంతో భారతదేశపు తొలి అంతర్జాతీయ బహుళ మోడల్ హబ్‌ను ఎక్కడ ఏర్పాటు చేయనున్నారు? – జోగిగోపా, అసోం
- 2019 నాలుగో ఆసియాన్–భారత వ్యాపార శిఖరాగ్ర సమావేశం ఎక్కడ జరిగింది? –మనీలా, ఫిలిప్పీన్స్
- శ్రీ సత్యసాయి సనాతన సంస్కృతి ప్రాజెక్టుకు భారత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఎక్కడ పునాది రాయి వేశారు? –కఖ్గేవా, జపాన్
- జపాన్ చక్రవర్తిగా 2019లో ఎవరు సింహాసనాన్ని అధిష్టించారు? –నరుహిటో
- 190 ఆర్థిక వ్యవస్థల్లో వ్యాపార నియంత్రణను పోలుస్తూ 'డూయింగ్ బిజినెస్ – 2020' నివేదికను విడుదల చేసిన సంస్థ ఏది? –ప్రపంచ బ్యాంక్
- 190 ఆర్థిక వ్యవసల్లో వ్యాపార నియంత్రణను పోలుస్తూ ప్రపంచ బ్యాంకు 17వ ఎడిషన్ విడుదల చేసిన 'డూయింగ్ బిజినెస్ –2020' నివేదికలో భారత్ ర్యాంక్ ఎంత? –63
- 2019 సంవత్సరానికి గాను ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనమిక్ స్టడీస్(ఐఈఎస్) ఇచ్చే 'ఉద్యోగ రత్న్' అవార్డును ఎవరు అందుకున్నారు? –ఠాకూర్ అనూప్ కుమార్
- 'గ్లోబల్ బయో ఇండియా–2019 మొదటి ఎడిషన్ శిఖరాగ్ర సమావేశానికి ఏ నగరం ఆతిథ్యం ఇవ్వనుంది? –న్యూఢిల్లీ, ఢిల్లీ
- భారత్, చైనా దేశాలకు చెందిన పర్యాటకులు లేదా వ్యాపార వేత్తలు వీసా లేకుండా తమ దేశంలో సందర్శించడానికి ఏ దేశం అనుమతించింది? –బ్రెజిల్
- అలీనోద్యమ దేశాధినేతలు పాల్గొన్న 18వ శిఖరాగ్ర సమావేశం ఎక్కడ జరిగింది? –బాకు, అజర్‌బైజాన్, టెహ్రాన్, ఇరాన్
- అమెరికా దళాలు సిరియాలో హతమార్చిన ఐఎస్ఐఎస్ ముఖ్యనాయకుడు ఎవరు? –అబు బకర్ అల్ బగ్దాది
- ఉక్కు అదనపు సామర్థ్యంపై గ్లోబల్ ఫోరం నిర్వహించిన మినిస్ట్రీయల్ మీటింగ్–2019 కు ఆతిథ్యం ఇచ్చిన నగరం ఏది? –టోక్యో, జపాన్
- ప్రపంచంలో ఉక్కును వినియోగించే మూడో అతిపెద్ద దేశం ఏది? –ఇండియా
- ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం (యూఎన్ఈపీ)తో భాగస్వామ్యాన్ని కలిగి ఉండి, ప్రపంచ నత్రజని సవాళ్లను పరిష్కరించడానికి కొత్త ప్రకటన చేసిన దేశం ఏది? –శ్రీలంక
- 2020 నుంచి ఏ భారతీయ నగరాలు ప్రపంచ బ్యాంక్ వ్యాపార సౌలభ్య సర్వే (ఈజీ ఆఫ్ డూయింగ్ బిజినెస్) జాబితాలో చోటు సంపాదిస్తాయి? –కోల్‌కతా, బెంగళూరు
- జమ్మూకశ్మీర్‌కు మొదటి లెఫ్టినెంట్ గవర్నర్‌గా నియమితులైన వారు ఎవరు? –గిరీష్ చంద్ర ముర్ము
- లద్దాక్‌కు తొలి లెఫ్టినెంట్ గవర్నర్‌గా నియమితులైన వారు? –రాధా కృష్ణ మథూర్
- గోవా రాష్ట్రానికి 18వ గవర్నర్‌గా ఎవరు నియమితులయ్యారు? –సత్యపాల్ మాలిక్
- ఇండోనేషియా 7వ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన వారు ఎవరు? –జోకో విడోడో
- హరియాణా రాష్ట్రానికి 11వ ముఖ్యమంత్రిగా ఎవరు ప్రమాణ స్వీకారం చేశారు? –మనోహర్ లాల్ ఖట్టర్

మిగతా రేపటి 'విద్య'లో... →

epaper.sakshi.com